రూ.2.80 కోట్ల విలువైన గంజాయి దహనం

ఎక్సైజ్ శాఖ ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి

మామిళ్లగూడెం, అక్టోబర్ 1: జిల్లాలో వివిధ తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న రూ. 2.80 కోట్ల విలువైన 1,120 కేజీల గంజాయిని ప్రభుత్వ నిబంధనల మేరకు దహనం చేసినట్లు ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. తల్లాడ మండలంలోని ప్రభుత్వ అనుమతి ఉన్న ఏడబ్ల్యూఎస్ కన్సల్టింగ్ లిమిటెడ్‌లో మంగళవారం దీనిని దహనం చేసినట్లు చెప్పారు. జిల్లాలోని ఆరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమో దు చేసిన 72 కేసులకు సంబంధించిన గంజాయిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ గణేశ్, ఈఎస్ నాగేంద్రరెడ్డి, ఏఈఎస్ వేణుగోపాల్‌రెడ్డి, సీఐలు పాల్గొన్నారు.

పోలీసులు బాధ్యతాయుతంగా పని చేయాలి

సిబ్బందితో మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ ప్రసాదరావు

కూసుమంచి,అక్టోబర్ 1: శాంతి భద్రతల పరిరక్షణ ఎంత ముఖ్యమో ప్రతీ ఉద్యోగి బాధ్యతా యుతంగా పనిచేయడం, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించటం ముఖ్యమని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు అన్నారు. మంగళవారం కూసుమంచి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులు, విధినిర్వహణ, జనరల్ డైరీ, పెట్రోలింగ్, సెక్టార్ అధికారుల పనితీరు, నేరాల నియంత్రణ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ వారికి తగిన భద్రత నమ్మకాన్ని కలిగించటం ముఖ్యమన్నారు. సీఐ సంతోష్,ఎస్సై నాగరాజుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బీట్‌ల నిర్వహణ, పాత నేరస్తుల కదలికలు, కమ్యూనిటీ పోలీస్, సీసీ కెమేరాల ఏర్పాటులో స్థానికుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో సత్తాచాటిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు

మధిర, అక్టోబర్1: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాస్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో మధిర జోనల్ బాలికల కబడ్డీ జూనియర్ టీం విన్నర్‌గా, సీనియర్ టీం రన్నర్‌గా సత్తా చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు హెచ్ఎం నండూరి విజయశ్రీ అభినందించారు. ఆమె మాట్లాడుతూ భవిష్యత్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని అభిలాషించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కే కృష్ణవేణి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నటరాజకుమారి, ఉపాధ్యాయులు జ్యోతి, నాగూర్‌వలీ, శ్రీనివాసరావు, నరసింహారావు, జీవనప్రశాంతి, విజయలక్ష్మి, శ్రీను, శంకర్‌రావు, రాజశేఖర్‌రావు, బట్టాచారి, లాల్‌అహ్మద్, శంషాద్‌బేగం, రాజ్యలక్ష్మి, సమత పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎర్రుపాలెం విద్యార్థి ఎంపిక

ఎర్రుపాలెం, అక్టోబర్ 1: ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎర్రుపాలెం ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థిని గుంటి శైలజ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ మారాబత్తుల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నవంబర్ 6న యాదాద్రి జిల్లా భువనగిరిలో జరుగుతాయని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మల్లెమడుగు విద్యార్థులు

రఘునాథపాలెం, అక్టోబర్ 1: రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు మల్లెమడుగు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఖమ్మం పటేల్ స్టేడియంలో మూడు రోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో వీరు పాల్గొన్నారు. అండర్-14, 17 విభాగాల్లో ఫుట్‌బాల్, ఖోఖో క్రీడల్లో ప్రథమ స్థానంలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులను హెచ్ఎం కృష్ణవేణి, పీడీ కృష్ణయ్య మంగళవారం అభినందించారు.

జిల్లాస్థాయి పోటీల్లో ఎస్ఎస్‌పాలెం విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి, అక్టోబర్ 1: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో సోమవారం జరిగిన జిల్లాస్థాయి ఆటల పోటీల్లో బాలికల విభాగంలో సత్తుపల్లి మండలంలోని సదాశివునిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్-14 వాలీబాల్, అండర్-14 కబడ్డీ విభాగంలో జీ.లాస్యప్రసన్న, జీ.రోషిని జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం కృష్ణవేణి తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు మట్టా అజయ్‌కుమార్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పుల్లారావు, గౌరీకుమారి, శిరీష అభినందించారు.

బాలికల కళాశాల విద్యార్థిని ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 1: ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని అమూల్య రోలర్ స్కెటింగ్ క్రీడలో స్టేట్ లెవల్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. అండర్-17 విభాగంలో పాల్గొనడానికి రూ.వెయ్యి ఆర్థిక సహాయం అందించారు.

ప్రజా సమస్యల దృష్టిని మళ్లించేందుకు హైడ్రా వివాదాలు

బోనకల్లు, అక్టోబర్ 1: ప్రజా సమస్యల దృష్టిని మళ్లించేందుకు రాష్ట్రంలో హైడ్రా వివాదాలను పాలకులు సృష్టించారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు విమర్శించారు. మంగళవారం మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో షేక్ ఉద్దండుసాహేబ్ అధ్యక్షతన జరిగిన సీపీఎం ఆళ్లపాడు గ్రామశాఖల మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు తమపై ప్రజల నుంచి వ్యతిరేకత ప్రారంభమైన సమయాల్లో ప్రజలకు అవసరం లేని సమస్యలు తీసుకు వస్తారన్నారు. హైడ్రా పేరుతో అక్రమ కట్టడాలను కూలుస్తూ చివరకు పేద ప్రజలపై కూడా హైడ్రాను ప్రయోగిస్తుందని విమర్శించారు. నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I,VANDANAPU SRINIVASA RAO CHANGED MY NAME AS VANDANAPU SRINIVAS RAO S/o. VANDANAPU NAGA BHUSHANAM, R/o. H.NO.9-1-110/2, KSP ROAD, PALONCHA- 507115, BK DIST. TG

KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విద్యార్థులకు వేమన పుస్తకాలు పంపిణీ

సత్తుపల్లి, అక్టోబర్ 1: లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వేమన శతకం పద్య పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందించారు. సంస్థ డైరెక్టర్ గండ్ర కిషోర్‌కుమార్‌రెడ్డి తమ తల్లిదండ్రులు గండ్ర రామిరెడ్డి, లక్ష్మీకాంతమ్మ జ్ఞాపకార్థం వెయ్యి పుస్తకాలను ప్రచురించారు. ఇప్పటికే రెండు వేల పుస్తకాలను గార్లపాటి పాపాచలం, బోల్లేపల్లి సత్యనారాయణరాజు స్మారక ట్రస్టు, ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రచురించగా విద్యాసంస్థల కోరిక మేరకు మరో వెయ్యి పుస్తకాలను లైవ్ సంస్థ ప్రచురించింది. వీటిని గండ్ర కిషోర్‌కుమార్‌రెడ్డి, శ్రీదేవి దంపతులు మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు అందజేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

విద్యాసంస్థల్లో 'ముందస్తు బతుకమ్మ' వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్: విన్‌ఫీల్డ్ పాఠశాలలో..

ఖమ్మం రూరల్: స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో..

ఉపాధ్యాయులు, మధిర: మడుపల్లి హైస్కూల్‌లో..

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 1: ఖమ్మంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విన్‌ఫీల్డ్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో బతుకమ్మ పండుగ విశిష్టతను పాఠశాల బాధ్యులు.. విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను పూజించి ఆడిపాడారు. పాఠశాల డైరెక్టర్లు మన్నె కిశోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్, గద్దె పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో తీరొక్క పూలతో బతుకమ్మలను తయారుచేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలతో అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ సుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మడుపల్లి హైస్కూల్‌లో..

మధిర, అక్టోబర్ 1: మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి హైస్కూల్‌లో మంగళవారం బతుకమ్మ ఉత్సవాలను హెచ్ఎం తోట నర్సింహారావు ప్రారంభించారు. విద్యార్థినులు రంగురంగుల బతుకమ్మలను ఒకచోట చేర్చి బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు సంధ్యాలక్ష్మి, శ్రీదేవి, శైలజ, జ్యోతిర్మయి, సీత, సువర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిగొండ: యడవల్లి పాఠశాలలో..

యడవల్లి పాఠశాలలో..

ముదిగొండ, అక్టోబర్ 1: విద్యా సంస్థలకు బుధవారం నుంచి సెలవుల నేపథ్యంలో మంగళవారం ముందస్తుగా మండలంలోని యడవల్లి పాఠశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మ ఆడిపాడారు. పుడమి తల్లి గొప్పదనాన్ని గౌరమ్మ కీర్తిని కొనియాడారు.

ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు

చింతకాని, అక్టోబర్ 1: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు మంగళవారం నిర్వహించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఆయా పాఠశాలల హెచ్ఎంల ఆధ్వర్యంలో విద్యార్థులు తీరొక్క పూలతో చక్కగా అమర్చి రకరకాల ఆకృతులతో బతుకమ్మలను తయారు చేశారు. వాటిని ఒక చోట పేర్చి బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం ఆయా బతుకమ్మలను కాల్వలు, చెరువులలో నిమజ్జనం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో కాంప్లెక్స్ హెచ్ఎంలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్ మండలంలో..

ఖమ్మం రూరల్, అక్టోబర్ 1: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం ముందస్తూ బతుకమ్మ సంబురాలు జరిపారు. తీరొక్క పూలతో ఉపాధ్యాయులు, విద్యార్థినులు బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. మండలంలోని హార్వెస్టు స్ప్రింగ్‌లీఫ్ పాఠశాల, మంగళగూడెం ఉన్నత పాఠశాల, వరంగల్ క్రాస్‌రోడ్‌లోని హ్యాపీ కిడ్స్ పాఠశాల, ఏదులాపురం జడ్పీ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు జరిగాయి.

కూసుమంచి మండలంలో..

కూసుమంచి, అక్టోబర్ 1: బతుకమ్మ పండుగ సందర్భంగా మండలంలోని నాయకన్‌గూడెం, ప్రగతి విద్యాలయం, జక్కేపల్లి, తదితర పాఠశాలల్లో విద్యార్థినులు బతకమ్మలు పేర్చి ఆడి పాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చింతకాని ఉన్నత పాఠశాలలో ..

ఖమ్మం రూరల్: హ్యాపీకిడ్స్ పాఠశాలలో..

కూసుమంచి: నాయకన్‌గూడెం పాఠశాలలో..

పెనుబల్లి : తాళ్లపెంట పాఠశాలలో..

చింతకాని: నాగులవంచలో...

వేంసూరు: కందుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో..

రేపటి నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 1: తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ఈ నెల 3 నుంచి 9 వరకు జరుగనున్నాయి. నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించి డీఈవో సోమశేఖరశర్మ, కోఆర్డినేటర్ పాపారావు ఏర్పాట్లు పూర్తి చేశారు. పదో తరగతి పరీక్షల కోసం ఖమ్మంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను, ఇంటర్ పరీక్షల కోసం రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కేంద్రాలుగా కేటాయించారు. పదో తరగతిలో 340 మంది, ఇంటర్‌లో 373 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

నేడు ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల ప్రారంభం

కారేపల్లి, అక్టోబర్ 1: మండలం లోని రేలకాయలపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన ఏకలవ్య మోడల్ గురుకుల బాలికల, బాలుర పాఠశాలను బుధవారం ప్ర ధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రా రంభించనున్నారు. రూ.30 కోట్ల వ్య యంతో నిర్మించిన ఈ పాఠశాలలో 480మంది విద్యార్థుల సామర్థ్యం ఉంటుంది. ఆరు నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు వసతి సౌక ర్యం ఉంది. ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రా రంభమైనప్పటికీ భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో కొణిజర్ల మండలంలోని ఓ ప్రైవేట్ అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్స వానికి జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారు.

సత్తుపల్లిలో వైద్యశిబిరం

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 1 : సత్తుపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లు, వాటర్ వర్కర్లకు మంగళవారం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్మికులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రవిబాబు, ఆరోగ్య సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, సమీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా డెయిరీ పనుల్లో వేగం పెంచాలి

అధికారుల సమీక్షలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

మామిళ్లగూడెం, అక్టోబర్ 1: ఇందిరా డెయిరీ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ సూచించారు. ఇందిరా డెయిరీ, మహిళా శక్తి, అమ్మ అదర్శ పాఠశాలల పురోగతి తదితర అంశాలపై ఎంపీడీవోలు, ఎంపీవో, డీపీఎం, ఏపీఎం, పంచాయితీ రాజ్, విద్యుత్ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. డెయిరీకి సంబంధించి పాల సేకరణ కేంద్రాల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని, మహిళాశక్తి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో డిమాండ్ ఉన్న మొక్కలను నర్సరీల్లో పెంచాలని ఆదేశించారు. మరుగుదొడ్లు అవసరం ఉన్న చోట నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అడిగిన అందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని, లేబర్ బడ్జెట్‌పై దృష్టి సారించాలని సూచించారు. డీఆర్‌డీవో సన్యాసయ్య, ఇతర అధికారులు సురేందర్, నాగలక్ష్మీ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

రికార్డులను పరిశీలిస్తున్న ఖమ్మం ఆర్డీవో గణేశ్

కొణిజర్ల, అక్టోబర్ 1: ధరణి రిజిస్ట్రేషన్, ఇతర ఫైళ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని ఖమ్మం ఆర్డీవో జీ.గణేశ్ రెవెన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అంజనాపురంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సర్వే నెంబర్ 106, 107, 108లో నూతనంగా సేకరించనున్న 60 ఎకరాల 36 కుంటలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ధరణి ఫైల్స్ రెవెన్యూ స్లాబ్, బుకింగ్స్, రిజిస్ట్రేషన్ పెండింగ్స్, ఇతర అంశాలపై రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ తఫాసుల్ హుస్సేన్, కొణిజర్ల సర్వేయర్ తిరుమల్, ఆర్ఐ అశోక్ ఉన్నారు.

డీఎస్సీలో మండలంలో ఇద్దరికి ర్యాంకులు

రాంభద్రరాజు

కృష్ణవేణి

ఎర్రుపాలెం, అక్టోబర్ 1: డీఎస్సీ ఫలితాల్లో మండలంలో ఇద్దరు ఉత్తమ ర్యాంకులు సాధించారు. రేమిడిచర్ల గ్రామానికి చెందిన చెన్నం రాజు రాంభద్రరాజు రెండోవ ర్యాంకు సాధించాడు. రాజులదేవరపాడు గ్రామానికి దుద్దుకూరు కృష్ణవేణి 71వ ర్యాంక్ సాధించారు. వీరిని పలువురు నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

శతాధిక వృద్ధురాలు మృతి

శాంతమ్మ (ఫైల్)

కారేపల్లి, అక్టోబర్ 1: మండలంలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వడ్డె శాంతమ్మ (101) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. శాంతమ్మకు ఏడుగురు కుమార్తెలు, కుమారుడు సంతానం. మనువళ్లు, మనువరాళ్లు, ముని మనువళ్లతో కలిపి వంద మందికి పైగా కుటుంబ సభ్యులున్నారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యతోపాటు పలువురు ప్రముఖులు శాంతమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సామాజిక సేవకులకు కలెక్టర్ సత్కారం

మాధవరపు నాగేశ్వరరావును సన్మానిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

మధిర, అక్టోబర్ 1: తమ జీవితాల్లో ఎన్నో ఒడిదుడుకులను, కష్టనష్టాలను ఎదుర్కొని వయోవృద్ధులై ఉండి కూడా సమాజ సేవకు అంకితమై ఉండడం ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సోమవారం ఖమ్మం డీటీడీసీ కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ, ఖమ్మం జిల్లా వయోవృద్ధుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 11 మంది సీనియర్ సిటిజన్లను సన్మానించారు. సమాజానికి వృద్ధుల మార్గదర్శకత్వం చాలా అవసరమని, శ్రేయోదామకమని కలెక్టర్ పేర్కొన్నారు. సన్మాన గ్రహీతను మధిర పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

కేటీఆర్‌పై దాడి పిరికిపందల చర్య

ఎర్రుపాలెం, అక్టోబర్ 1: అక్రమంగా పేద ప్రజల ఇళ్లను హైడ్రా పేరుతో కూలుస్తున్న సందర్భంగా బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కారుపై దాడి చేసిన కాంగ్రెస్ దుండగుల దాడి పిరికిపందె చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు మంచి సంస్కృతి కాదని, భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు కాంగ్రెస్ నేతలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

టెన్త్ సర్టిఫికెట్ల కోసం 41 మంది దరఖాస్తులు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 1: ఇటీవలి మున్నేటి వరదల్లో సర్టిఫికెట్లు కోల్పోయిన వారిలో 41 మంది బాధితులు టెన్త్ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర కార్యాలయం నుంచి పదో తరగతి సర్టిఫికెట్లు తెప్పించి ఇచ్చేందుకు జిల్లా విద్యాశాఖ ఖమ్మంలో ఓ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేసిన విషయం విదితమే. పాత డీఈవో కార్యాలయంలోని ఈ శిబిరం ఈ నెల 3 వరకు అందుబాటులో ఉండనుంది. కాగా, 680 మంది వరద బాధితులు తమ సర్టిఫికెట్లను కోల్పోయినట్లు ఇటీవలి సర్వేలో అధికారులు గుర్తించారు. ఎస్ఎస్‌సీ హాల్‌టికెట్ నెంబర్, సర్టిఫికెట్ నెంబర్ వంటి ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియను సెక్టోరల్ అధికారి చుంచు రామకృష్ణ పర్యవేక్షిస్తున్నారు.

యువజనోత్సవాల్లో ఎస్‌బీఐటీ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 1: ఖమ్మంలోని ఎస్‌బీఐటీ కళాశాల విద్యార్థులు జాతీయ యువజనోత్సవాల్లో ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ మేరకు ప్రతిభ చూపిన విద్యార్థులను మంగళవారం తమ కళాశాలలో అభినందించా రు. కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

'హార్వెస్ట్'లో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ

స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 1: నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు ఆ పాఠశాల యాజమాన్య బాధ్యులు మంగళవారం స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా 'మన పరిసరాలే మన ఆరోగ్య నిలయాలు' అంటూ నినాదాలు చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్, ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శన

ముదిగొండ, అక్టోబర్ 1: ఆశా డే సందర్భంగా ముదిగొండలోని పీహెచ్‌సీని మంగళవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి చందూనాయక్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ నేషనల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా పరీక్షలు నిర్వహించి ఎన్‌డీసీ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. చిన్న పిల్లకుల క్రమం తప్పకుండా టీకాలు వేయాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ సంఖ్యను పెంచాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి అరుణాదేవి, సీహెచ్‌వో మధుసూదన్‌రావు, ఫార్మసిస్ట్ సత్యవతి, సిబ్బంది రాణి, పద్మావతి, లత పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ కోర్టు నిర్వహణను పరిశీలించిన జిల్లా జడ్జి

మధిర, అక్టోబర్ 1: మధిర పట్టణంలో మంజూరైన సీనియర్ సివిల్ కోర్టు నిర్వహణ కోసం చేపట్టిన పనులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ రాజగోపాల్ మంగళవారం మధిర కోర్టు న్యాయమూర్తి టీ కార్తిక్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులపై ఆర్‌అండ్‌బీ ఈఈ జీ తానేశ్వర్‌కు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

కారేపల్లి, అక్టోబర్ 1 : కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత పడిన ఘటన మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. యాదవకాలనీకి చెందిన ఇంటి ఆవరణలో ఉన్న గొర్ల గుంపుపై కుక్కలు దాడి చేయగా సుమారు 20మృతి చెందినట్లు బాధితుడు జంగా మధు తెలిపారు. బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌసుద్దీన్ ఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి రూ.5 వేలు అందజేశారు.

లారీ అసోసియేషన్ కార్యవర్గానికి సన్మానం

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 1 : లారీ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని సత్తుపల్లి ఎమ